Registered No. HSE/49 [Price : Rs. 2-40 Paise.

తెలంగాణ రాజపత్రము

# THE TELANGANA GAZETTE

## PART IV-B EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 3] HYDERABAD, SATURDAY, FEBRUARY 21, 2015.

### TELANGANA ACTS, ORDINANCES AND REGULATIONS Etc.

The following is the authoritative text in English language of the Ordinance promulgated by the Governor on the 20th February, 2015 is being published under article 348 (3) of the Constitution of India for general information:-

### TELANGANA ORDINANCE No. 3 OF 2015.

Promulgated by the Governor in the Sixty-sixth Year of the Republic of India.

**AN ORDINANCE TO PROVIDE FOR THE ACQUISITION OF RIGHT OF USER IN LAND FOR LAYING PIPELINES FOR SUPPLYING DRINKING WATER TO MUNICIPALITIES, GRAM PANCHAYATS HABITATIONS AND TO MEET THE DEMANDS OF INDUSTRIES AND FOR MATTERS CONNECTED THEREWITH OR INCIDENTAL THERETO.**

Whereas pursuant to the enactment of the Andhra Pradesh Re-organization Act, 2014 (Central Act No.6 of 2014) the State of Telangana has come to be formed with the territories specified therein w.e.f. 2.6.2014 ;

And whereas, the State Government of Telangana proposes to execute the Telangana Water Grid, a Mega Water Supply Scheme, envisaging the supply of drinking water to Municipalities, Gram Panchayat's habitations besides meeting the demands of industries, involving laying large number of pipelines running to about 1.25 lakh K.Ms. across the nine districts from more than 36 sources of reservoirs located on Krishna, Godavari rivers;

And whereas, though land can be acquired outright for laying such pipelines under the law governing the land acquisition, as the water pipelines will be laid underground, outright acquisition of land involving a long-drawn procedure besides being costly, the outright acquisition of land is considered not necessary and it has been considered sufficient to acquire the mere right to user in the land for laying the pipelines and their maintenance;

And whereas, it has been decided to acquire a right of user in the land to lay pipelines for drinking water grid by undertaking a suitable legislation providing for the acquisition of right of user in any land for laying pipelines and their maintenance;

And whereas, the Legislature of the State is not now in session and the Governor is satisfied that the circumstances exist which render it necessary for him to take immediate action;

Now therefore in exercise of the powers conferred by clause (1) of article 213 of the Constitution of India, the Governor hereby promulgate the following Ordinance:-

1. (1) This Ordinance may be called the Telangana Water Grid Pipelines (Acquisition of Right of User in Land) Ordinance, 2015. Short title, extent and commencement.

(2) It extends to the whole of the State of Telangana.

(3) It shall come into force atonce.

2. In this Ordinance, unless the context otherwise requires,- Definitions.

(a) "competent authority" means any person or authority authorized by the State Government by notification in the Official Gazette, to perform the functions of the competent authority under this Ordinance;

(b) "Corporation" means any body corporate established under any Telangana Act or any other law for the time being in force in the State of Telangana and includes a Company formed and registered under the Companies Act, 2013;

(c)"Government" means the State Government of Telangana,

(d) "Land owner" includes any person,-

(i) whose name is recorded as the owner of the land or part thereof, in the records of the authority concerned;

(ii) who is granted forest rights under the Scheduled Tribes and Other Traditional Forest Dwellers (Reorganization of Forest Rights) Act, 2006 (2 of 2007) or under any other Law for the time being in force;

(iii) who is entitled to be granted patta rights on the land under any law of the State including assigned lands;

(iv) who has been declared as such by an order of the Court or authority;

(e) "Notification" means the notification published in the Telangana Gazette and the word notified shall be construed accordingly;

(f) "Person" includes an individual, un-divided Hindu family, a Trustee, a Company, a Society or an Association of individuals whether incorporated or not;

(g) "prescribed" means prescribed by rules made under this Ordinance;

(h) "Water Grid" means a network of synchornized Water providers and consumers, connected by transmission or transportation and distribution pipelines and operated by one or more control centres.

Publication of Preliminary notification.

3. (1) Whenever it appears to the State Government that it is necessary in the public interest that for the transport of water from one area to another area, pipelines may be laid by the State Government or a Corporation and that for the purpose of laying such pipelines, it is necessary to acquire the right of user in any land under which such pipelines may be laid, it may, by notification declare its intention to acquire the right of user therein.

(2) Every notification under sub-section (1) shall give a brief description of such land.

(3) The competent authority shall cause the substance of the notification to be published at such places and in such manner as may be prescribed.

Hearing of objections.

4. (1) Any person interested in the land may, within thirty days from the date of the publication of notification under sub-section (1) of section 3, object to the laying of the pipelines under the land.

(2) Every objection under sub-section (1) shall be made to the competent authority in writing and shall set out the grounds thereof; and the competent authority shall give the objector an opportunity of being heard either in person or by a legal practitioner and may, after hearing all such objections and after making such further inquiry, if any, as that authority thinks necessary, by order either allow or disallow the objections.

(3) Any order made by the competent authority under sub-section (2) shall be final.

Power of officers to enter, survey and excavate.

5. On the issue of a notification under sub-section (1) of section 3, it shall be lawful for any person authorized by the State Government or, as the case may be, the Corporation which proposes to lay pipelines for transporting water and its servants and workmen,-

(a) to enter upon and survey and take levels of any land specified in the notification;

(b) to dig or bore into the sub-soil;

(c) to set out the intended line of work;

(d) to mark such levels, boundaries and line by placing marks and cutting trenches;

(e) to cut down and clear away any part of any standing crop, fence or jungle where otherwise survey cannot be completed and levéls taken and the boundaries and line marked;

(f) to do all other acts necessary to ascertain whether pipelines can be laid under the land:

Provided that while exercising any power under this section, such person or any servant or workman of such person shall cause as little damage or injury as possible to such land.

Declaration of acquisition of right of user.

6. (1) Where no objection under sub-section (1) of section 4 has been made to the competent authority within the period specified therein or where the competent authority has disallowed the objections under sub-section (2) thereof the competent authority shall, as soon as may be, submit a report accordingly to the State Government and upon receipt of such report, the State Government shall declare, by notification, that the right of user in the land for laying the pipelines shall be acquired.

(2) On the publication of the declaration under sub-section (1), the right of user in the land shall vest absolutely in the State Government free from all encumbrances.

(3) Where in respect of any land, a notification has been issued under subsection (1) of section 3, but no declaration under this section has been published within a period of one year from the date of that notification, that notification shall cease to have effect on the expiration of the said period.

(4) Notwithstanding anything contained in sub-section (2), the State Government may, on such terms and conditions as it may think fit, to impose, direct by order in writing that the right of user in the land for laying the pipelines shall, instead of vesting in the State Government, vest, either on the date of publication of the declaration or, on such other date as may be specified in the order, in the Corporation proposing to lay the pipelines and thereupon the right of such user in the land shall, subject to the terms and conditions so imposed, vest in that Corporation free from all encumbrances.

Laying of Pipelines.

7. (1) Where the right of user in any land has vested in the State Government or, as the case may be, the Corporation under section 6,-

(i) it shall be lawful for any person authorized by the State Government or, as the case may be, the Corporation, and its servants and workmen to enter upon the land and lay pipelines or to do any other thing necessary for laying of pipelines:

Provided that no pipeline shall be laid under,-

(a) any land which, immediately before the date of the publication of notification under sub-section (1) of section 3, was used for residential purposes;

(b) any land on which there stands any permanent structure which was in existence immediately before the said date;

(c) any land which is appurtenant to a dwelling house; or

(d) any land at a depth which is less than one metre from the surface; and

(ii) such land shall be used only for laying the pipelines and for maintaining, examining, repairing, altering or removing any such pipelines or for doing any other thing necessary for any of the aforesaid purposes or for the utilization of such pipelines.

(2) If any dispute arises with regard to any matter referred to in paragraph (b) or (c) of the proviso to clause (i) of sub-section (1), the dispute shall be referred to the competent authority whose decision thereon shall be final.

**Power to enter land for inspection, etc.**

8. For maintaining, examining, repairing, altering or removing any pipeline, or for doing any other thing necessary for the utilization of the pipelines or for the making of any inspection or measurement for any of the aforesaid purposes, any person authorized in this behalf by the State Government or, as the case may be, the Corporation may, after giving reasonable notice to the occupier of the land under which the pipelines have been laid, enter therein with such workmen and assistants as may be necessary:

Provided that, where such person is satisfied that an emergency exists, no such notice shall be necessary:

Provided further that, while exercising any powers under this section, such person or any workmen or assistants of such person, shall cause as little damage or injury as possible to such land.

**Restrictions regarding the use of land.**

9. (1) The owner or occupier of the land with respect to which a declaration has been made under sub-section (1) of section 6, shall be entitled to use the land for the purpose for which such land was put to use immediately before the date of the notification under sub section (1) of section 3:

Provided that such owner or occupier shall not after the declaration under sub-section (1) of section 6,-

(i) construct any building or any other structure;

(ii) construct or excavate any tank, well, reservoir or dam;

(iii) plant any tree on that land.

(2) The owner or occupier of the land under which any pipeline has been laid shall not do any thing or permit any thing to be done which will or is likely to cause any damage in any manner whatsoever, to the pipeline.

(3) Where the owner or occupier of the land with respect to which a declaration has been made under sub-section (1) of section 6,-

(a) constructs any building or any other structure;

(b) constructs or excavates any well, tank, reservoir or dam;

(c) plants any tree,

on that land, the Collector within the local limits of whose jurisdication such land is situate may, on an application made to it by the competent authority and after holding such inquiry, as he may deem fit, cause the building, structure, reservoir, dam or tree to be removed or the well or tank to be filled up, and the costs of such removal or filling up shall be recoverable from such owner or occupier.

Compensation.

10. (1) Where in the exercise of the powers conferred by section 5,7 or 8 by any person, any damage, loss or injury is sustained by any person interested in the land under which the pipeline is proposed to be, or is being or has been laid, the State Government or, as the case may be, the Corporation shall be liable to pay compensation to such person for such damage, loss or injury, the amount

of which shall be determined by the competent authority in the first instance.

(2) If the amount of compensation, determined by the competent authority under sub-section (1) is not acceptable to either of the parties, the amount of compensation shall, on application by either of the parties to the Collector within the limits of whose jurisdiction the land or any part thereof is situate, be determined by that Collector.

(3) The competent authority or, as the case may be, the Collector while determining the compensation under sub-section (1) or, as the case may be, sub-section (2), shall have due regard to the damage or loss sustained by any person interested in the land by reason of,-

(i) the removal of trees or standing crops, if any, on the land while exercising the powers under sections 5, 7, 8;

(ii) the temporary severance of the land under which the pipeline has been laid from other lands belonging to, or in the occupation of, such person;

(iii) any injury to any other property, whether movable or immovable, or the earnings of such persons caused in any other manner:

Provided that in determining the compensation no account shall be taken of any structure or other improvement made in the land after the date of publication of the notification under sub section (1) of section 3.

(4) Where the right of user of any land has vested in the State Government or, as the case may be, the Corporation, it shall in addition to the compensation if any payable under sub-section (1), be liable to pay to the owner and to any other person whose right of enjoyment in that land has been affected in any manner whatsoever by reason of such vesting, compensation calculated at 10%

of the market value of the land on the date of the publication of the notification under sub-section (1) of section 3.

(5) The market value of the land on the said date shall be determined by the competent authority and if the value so determined by that authority is not acceptable to either of the parties, it shall, on application by either of the parties to the Collector referred to in sub-section (2), be determined by that Collector.

(6) The decision of the Collector under sub-section (2) or sub-section (5) shall be final.

Deposit and payment of compensation.

11. (1) The amount of compensation determined under section 10 shall be deposited by the State Government or, as the case may be, the Corporation, with the competent authority within such time and in such manner as may be prescribed.

(2) If the amount of compensation is not deposited within the time prescribed under sub-section (1), the State Government or, as the case may be, the Corporation shall be liable to pay interest thereon at the rate of nine per cent per annum, if the amount of compensation is deposited within one year after the period prescribed under sub-section (1); and at the rate of fifteen per cent per annum if the amount of compensation is deposited after the expiry of the said one year.

(3) As soon as may be after the compensation has been deposited under sub-section (1), the competent authority shall, on behalf of the State Government or, as the case may be, the Corporation pay the compensation to the persons entitled thereto.

(4) Where several persons claim to be interested in the amount of compensation deposited under sub-section (1), the competent authority shall determine the persons who in its opinion are entitled to receive the compensation and the amount payable to each of them.

(5) If any dispute arises as to the apportionment of the compensation or any part thereof or as to the persons to whom the same or any part thereof is payable, the competent authority shall refer the dispute to the Collector within the limits of whose jurisdiction the land or any part thereof is situate and the decision of the Collector thereon shall be final.

Collector and competent authority to have certain powers of civil court.

12. The Collector and the competent authority shall have, for the purposes of this Ordinance, all the powers of a Civil Court while trying a suit under the Code of Civil Procedure, 1908 in respect of the following matters, namely:-

(a) summoning and enforcing the attendance of any person and examining him on oath;

(b) requiring the discovery and production of any document;

(c) reception of evidence on affidavits;

(d) requisitioning any public record from any court or office;

(e) issuing commission for examination of witnesses.

Protection of action taken in good faith.

13. (1) No suit, prosecution or other legal proceeding shall lie against any person for anything which is in good faith done or intended to be done in pursuance of this Ordinance or any rules or notification made or issued there under.

(2) No suit or other legal proceeding shall lie against the State Government, Corporation or, as the case may be, the competent authority for any damage, loss or injury caused or likely to be caused by anything which is in good faith done or intended to be done in pursuance of this Ordinance or any rules or notification made or issued thereunder.

Bar of jurisdiction of Civil Court.

14. No Civil Court shall have jurisdiction in respect of any matter which the Collector or, as the case may be, the competent authority is empowered by or under this Ordinance to determine and no injunction shall be granted by any court or other authority in respect of any action taken or proposed to be taken in pursuance of any power conferred by or under this Ordinance.

Penalty.

15. (1) Whoever wilfully obstructs any person in doing any of the acts authorized under section 5, 7 or as the case may be, section 8 or wilfully fills up, destroys, damages or displaces any trench or mark made under section 5 or wilfully does anything prohibited under the proviso to sub-section (1) of section 9, shall be punishable with imprisonment which may extend to six months or fine or both.

(2) Whoever wilfully removes, displaces, damages or destroys any pipeline laid under section 7, shall be punishable with rigorous imprisonment for a term which shall not be less than one year, but which may extend to three years and shall also be liable to fine.

Certain offences to be cognizable.

16. Notwithstanding anything contained in the Code of Criminal Procedure, 1973, an offence falling under sub-section (2) of section 15 shall be deemed to be congnizable within the meaning of that Code.

Power to remove difficulties.

17. If any doubt or difficulty arises in giving effect to the provisions of this Ordinance the State Government may, within a period of three years from the commencement of this Ordinance, by order published in the Gazette, make such provision as appears to it to be necessary or expedient for removing the difficulty.

Power to make rules.

18. (1) The Government may, by notification, make rules for carrying out all or any of the purposes of this Ordinance.

(2) In particular and without prejudice to the generality of the foregoing power, such rules may provide for all or any of the following matters, namely:-

(a) the places at which and the manner in which the substance of the notification may be published under sub-section (3) of section 3;

(b) the time within which and the manner in which the amount of compensation shall be deposited under sub-section (1) of session 11.

(3) Every rule made under this Ordinance shall, immediately after it is made, be laid before the Legislature of the State, if it is in session and if it is not in session, in the session immediately following for a total period of fourteen days which may be comprise in one session or in two successive sessions and if, before the expiration of the session in which it is so laid or the session immediately following the Legislature of the State agrees in making any modification in the rule or in the annulment of the rule, the rule shall, from the date on which the modification or annulment is notified, have effect only in such modified form or shall stand annulled as the case may be, so however, that any such modification or annulment shall be without prejudice to the validity of anything previously done under that rule.

19. The provisions of this Ordinance shall be in addition to and not in derogation of any other law for the time being in force relating to the acquisition of land. Application of other laws not barred.

**E.S.L. NARASIMHAN,**
Governor of Telangana.

**A. SANTHOSH REDDY,**
Secretary to Government,
Legal Affairs, Legislative Affairs & Justice,
Law Department.

Registered No. HSE/49

# తెలంగాణ రాజపత్రము
# THE TELANGANA GAZETTE
## PART IV-B EXTRAORDINARY
## PUBLISHED BY AUTHORITY

No. 3] HYDERABAD, SATURDAY, FEBRUARY 21, 2015

## TELANGANA ACTS, ORDINANCES AND REGULATIONS Etc.

2015, ఫిబ్రవరి 20వ తేదీన గవర్నరు జారీ చేసిన ఈ క్రింది అధ్యాదేశమును అందరి ఎరుక నిమిత్తము ఇందుమూలముగా ప్రచురించడమైనది.

## 2015 లోని 3వ అధ్యాదేశము

భారత ప్రజా రాజ్యపు అరవై ఆరవ సంవత్సరములో గవర్నరుచే జారీచేయబడినది.

పరిశ్రమల అవసరాలను తీర్చుటకు మరియు పురపాలికలు, గ్రామ పంచాయతీల, నివాసస్థానములకు త్రాగునీటి సరఫరా కొరకు పైపులైనులు వేయుటకై భూవినియోగదారుల హక్కును ఆర్జించుటకు సంబంధించిన లేక దాని అనుషంగికమైన విషయములను నిబంధించుటకైన అధ్యాదేశము.

ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టము, 2014 (2014లోని 6వ కేంద్ర చట్టము) దానిలో నిర్దేశించబడిన ప్రాదేశికములతో శాసనముగా చేయబడిన పర్యవసానంగా 02-06-2014వ తేదీ నుండి తెలంగాణ రాష్ట్రము రూపొందించబడినందుననూ;

పరిశ్రమల అవసరాలను తీర్చడంతోపాటుగా పురపాలికలు, గ్రామపంచాయితీల నివాసస్థానములకు త్రాగునీటి సరఫరాను ఆశిస్తూ కృష్ణా, గోదావరి నదుల ఉనికిలోనున్న రిజర్వాయర్ల యొక్క 36కు మించియున్న వనరుల నుండి తొమ్మిది జిల్లాల మీదుగా అధిక సంఖ్యలో పైపులైనులను వేయాలనే ప్రమేయముతో సుమారుగా 1.25 లక్షల కిలోమీటర్ల వరకు సాగే విధంగా తెలంగాణ త్రాగునీటి పథకము అనే ఒక మెగా నీటి సరఫరా పథకమును అమలు పరచాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిపాదించి నందుననూ;

భూసేకరణకైన శాసనము క్రింద అట్టి పైపులైనులు వేయుటకు భూమిని పూర్తిగా అర్జించగలిగిననూ భూమి లోపల పైపులైనులు వేయడానికి భూమిని పూర్తిగా ఆర్జించుట సుదీర్ఘమైన ప్రక్రియ మరియు ఖర్చుతో కూడిన దగుట వలన, భూమిని పూర్తిగా ఆర్జించవలసిన అవసరము లేదని, పైపులైనులు వేయుటకు మరియు వాటి నిర్వహణకు భూవినియోగదారుని హక్కును మాత్రమే ఆర్జించిన చాలునని భావించినందుననూ;

పైపులైనులు వేయుటకు మరియు వాటి నిర్వహణకైన ఏదేని భూమి యొక్క వినియోగదారుని హక్కును ఆర్జించుటకై తగిన శాసనము చేయుట ద్వారా త్రాగునీటి పథకముకైన పైపులైనులు వేయుటకై భూవినియోగదారుల హక్కును ఆర్జించవలెనని నిర్ణయించినందునూ;

రాష్ట్రశాసనమండలి ఇప్పుడు అధివేశనములో లేనందుననూ, మరియు వెంటనే చర్య తీసుకొనవలసిన పరిస్థితులు ఏర్పడినవని తెలంగాణ గవర్నరు అభిప్రాయబడినందుననూ;

భారత సంవిధానం యొక్క 213వ అనుచ్ఛేదపు ఖండము (1) ద్వారా ఒసగబడిన అధికారములను వినియోగిస్తూ, గవర్నరు ఇప్పుడు ఇందుమూలముగా ఈ క్రింది అధ్యాదేశమును జారీ చేయుచున్నారు:-

1. (1) ఈ అధ్యాదేశమును తెలంగాణ త్రాగునీటి–నీటిపైపులైనుల పథకము (భూవినియోగదారుల హక్కును ఆర్జించుట) అధ్యాదేశము, 2015 అని పేర్కొనవచ్చును; సంగ్రహ నామము, విస్తరణ మరియు ప్రారంభము.

(2) ఇది తెలంగాణ రాష్ట్రమంతటికిని విస్తరించును;

(3) ఇది వెంటనే అమలులోనికి వచ్చును.

2. ఈ అధ్యాదేశములో సందర్భమును బట్టి అర్థము వేరుగా ఉన్ననే తప్ప,- నిర్వచనములు.

(ఎ) "సమర్థ ప్రాధికారము" అనగా ఈ అధ్యాదేశము క్రింద సమర్థ ప్రాధికారము యొక్క కృత్యములను నిర్వర్తించుటకు రాష్ట్ర ప్రభుత్వముచే అధికారిక గెజెటులో అధిసూచన ద్వారా ప్రాధికార మొసగబడినట్టి ఎవరేని వ్యక్తి లేదా ప్రాధికార సంస్థ అని అర్థము;

(బి) " కార్పొరేషను" అనగా ఏదేని తెలంగాణ చట్టము లేదా తెలంగాణ రాష్ట్రములో తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర చట్టము క్రింద ఏర్పాటు చేయబడిన ఏదేని నికాయము అని అర్థము

మరియు ఇందులో కంపెనీల చట్టము, 2013 క్రింద రూపొందించబడి రిజిస్ట్రీకరణ చేయబడిన కంపెని చేరియుండును;

(సి) "ప్రభుత్వము" అనగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము అని అర్థము;

(డి) "భూయజమాని" అను పదములో,-

(i) సంబంధిత ప్రాధికార సంస్థ యొక్క రికార్డులలో భూమి లేక దానిలోని భాగము యొక్క యజమానిగా పేరు నమోదు చేయబడిన;

(ii) అనుసూచిత జనజాతుల మరియు ఇతర పరంపరానుగత అటవీ నివాసితుల (అటవీ హక్కుల గుర్తింపు) చట్టము, 2006 (2007 లోని 2వది) లేదా తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర శాసనము క్రింద అటవీ హక్కులు మంజూరు చేయబడిన;

(iii) అసైను చేయబడిన భూములతో సహా రాష్ట్రములోని ఏదేని శాసనము క్రింద భూమిపై పట్టా హక్కులను మంజూరు చేయుటకు అర్హత కలిగియున్న;

(iv) న్యాయస్థానము లేక ప్రాధికార సంస్థ యొక్క ఉత్తరువు ద్వారా అట్లు ప్రఖ్యానించబడిన, ఎవరేని వ్యక్తి చేరియుండును;

(ఇ) "అధిసూచన" అనగా తెలంగాణ గెజెటులో ప్రచురించబడిన అధిసూచన అని అర్థము మరియు అధిసూచిత అను పదమును తదనుసారముగా అన్వయించుకొనవలెను;

(ఎఫ్) "వ్యక్తి" అను పదములో వైయక్తిక, అవిభాజిత హిందూ కుటుంబం, ట్రస్టీ, కంపెనీ, సంఘము లేదా నిగమితమైనదైననూ కాకున్ననూ వ్యక్తుల అసోసియేషను చేరియుండును.

(జి) "విహిత పరచబడిన" అనగా ఈ అధ్యాదేశము క్రింద చేయబడిన నియమముల ద్వారా ప్రభుత్వముచే విహితపరచబడిన అని అర్థము;

(హెచ్) "త్రాగునీటి పథకము" అనగా ఒకటి లేక అంతకంటె ఎక్కువ నియంత్రణా కేంద్రాలచే నడుపబడుతూ ప్రసారణ లేక రవాణా లేక పైపులైనుల ద్వారా పంపిణీ చేయుచూ సమకాలీన మొనర్చబడిన నీటిని అందించువారి మరియు వినియోగదారుల మధ్య సంధానమ్మైవున్న నెట్ వర్క్ అని అర్థము.

ప్రాథమిక అధిసూచన యొక్క ప్రచురణ.

3. (1) ప్రజాహితము దృష్ట్యా నీటిని ఒక ప్రాంతము నుండి మరొక ప్రాంతమునకు రవాణా చేయుటకై రాష్ట్ర ప్రభుత్వము లేదా కార్పొరేషన్ పైపులైనులు వేయవలసి ఉన్నదని, మరియు అట్టి పైపులైనులు వేయు ప్రయోజనము కొరకు, అట్టి పైపులైనులు వేయవలసియున్న ఏదేని భూమి వినియోగదారుని యొక్క హక్కును ఆర్జించుట అవసరమని భావించినపుడు ప్రభుత్వము, అధికారిక గెజెటులో అధిసూచనద్వారా, దానిలోని వినియోగదారుని హక్కును ఆర్జించుటకైన తన ఉద్దేశమును ప్రకటించవచ్చును;

(2) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ప్రతి అధిసూచనలో భూమి యొక్క సంగ్రహమైన వివరణ ఇవ్వవలెను;

(3) సమర్థ ప్రాధికారము ప్రచురించవలసియున్న అధిసూచన యొక్క సారాంశమును విహితపరచబడునట్టి స్థలములోను మరియు అట్టి రీతిలోను ఉండునట్లు చూడవలెను.

అభ్యంతరములను విన్నవించుట.

4. (1) భూమియందు హితమును కలిగియున్న ఎవరేని వ్యక్తి, 3వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద అధిసూచన ప్రచురితమైన తేదీనుండి ముప్పది దినముల లోపుగా, భూమిలో పైపులైనులు వేయుటకైన అభ్యంతరమును తెలుపుకొనవచ్చును.

(2) ప్రతి అభ్యంతరమును, దానికైన కారణములను వివరించుచూ వ్రాతమూలకముగా సమర్థప్రాధికారమునకు చేయవలెను మరియు సమర్థ

ప్రాధికారము, వ్యక్తిగతముగాగాని లేదా న్యాయవాది ద్వారాగాని అభ్యంతరము తెలియచేసిన వ్యక్తికి విన్నవించుకొనుటకు అవకాశమీయవలెను మరియు అట్టి అభ్యంతరములన్నింటిని ఆకర్ణించిన తరువాత మరియు తాను అవసరమని భావించునట్టి ఏదేని తదుపరి విచారణను జరిపిన మీదట ప్రాధికారసంస్థ ఉత్తరువు ద్వారా ఆ అభ్యంతరములను అనుమతించవచ్చును లేక నిరాకరించవచ్చును.

(3) సమర్థ ప్రాధికారముచే ఉప-పరిచ్ఛేదము (2) క్రింద చేయబడిన ఏదేని ఉత్తరువు అంతిమమైనదై ఉండును.

ప్రవేశించుటకు, సర్వేచేయుటకు మరియు త్రవ్వకమునకై అధికారులకు గల అధికారములు.

5. 3వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద అధిసూచన జారీచేయబడిన మీదట, పైపులైనులు వేయు ప్రయోజనము కొరకు నీటిని, సేవకులను మరియు కార్మికులను రవాణా చేయుటకై రాష్ట్ర ప్రభుత్వము లేక సందర్భానుసారముగా కార్పొరేషనుచే ప్రాధికారమొసగబడిన ఎవరేని వ్యక్తి,-

(ఎ) అధిసూచనలో నిర్దిష్టపరచిన ఏదేని భూమిలో ప్రవేశించుటకు, సర్వే చేయుటకు మరియు సమతలములను తీసుకొనుటకు;

(బి) భూమి క్రింది పొరలలోనికి తవ్వుటకు, బోరు వేయుటకు;

(సి) ఉద్దేశించిన పని క్రమమును రూపొందించుటకు;

(డి) కందకములను పూడ్చుట మరియు గుర్తులు వేయుట ద్వారా అట్టి సమతలములు, సరిహద్దుల గుర్తులు వేయుట;

(ఇ) సమతలములు తీసుకొనుట, సరిహద్దులు మరియు గుర్తులు వేయుట, ఏదేని పొలము మీది పంట, కంచె లేక అడవి లేక వాటిలోని ఏదేని భాగమును కత్తిరించుట, తొలగించుట మరియు ఇతర విధముగా సర్వేను పూర్తిచేయబడనపుడు; మరియు

(ఎఫ్) భూమిలో పైపులైనులు వేయవచ్చునా అనుదానిని అంచనా వేయుటకు అవసరమైన అన్ని ఇతర చర్యలను తీసుకొనుటకు,

శాసన సమ్మతమై ఉండును:

అయితే, అట్టి వ్యక్తి లేక అట్టి వ్యక్తి యొక్క కార్మికుడు ఈ పరిచ్ఛేదము క్రింద ఏదేని అధికారమును వినియోగించునపుడు, సాధ్యమైనంత వరకు అట్టి భూమికి తక్కువ చెరుపు లేక హాని జరుగునట్లు చూడవలెను.

6. (1) 4వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద నిర్దిష్ట పరచబడిన కాలావధిలోపుగా సమర్థ ప్రాధికారమునకు అభ్యంతరమును చేయబడనపుడు లేదా ఆ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) క్రింద సమర్థప్రాధికారము ఆ అభ్యంతరములను నిరాకరించినపుడు, ప్రాధికార సంస్థ, పైపులైనులు వేయుటకైన భూవినియోగదారుని హక్కును ఆర్జించినట్లుగా అధికారిక గెజెటులో అధిసూచనను ప్రకటించుటకై వీలైనంత త్వరగా నివేదికను సమర్పించవలెను; వినియోగదారుని హక్కును ఆర్జించినట్లుగా ప్రకటించుట.

(2) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ప్రకటనను ప్రచురించినమీదట, భూమి వినియోగదారుని యొక్క ఋణాదిభారములన్నింటి నుండి విముక్తమై సంపూర్ణముగా ప్రభుత్వమునందు నిహితమగును;

(3) ఏదేని భూమికి సంబంధించి, 3వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద అధిసూచన జారీ చేయబడి, అయితే ఈ పరిచ్ఛేదము క్రింద ఆ అధిసూచన ప్రచురించబడిన తేదీ నుండి ఒక సంవత్సర కాలావధిలోపుగా ప్రకటన చేయబడనపుడు, సదరు కాలావధి ముగిసిన మీదట ఆ అధిసూచన అమలును కోల్పోవును;

(4) ఉప-పరిచ్ఛేదము (2)లో ఏమి ఉన్నప్పటికినీ, రాష్ట్రప్రభుత్వము, తాను విధించుటకు సబబని భావించునట్టి నిబంధనలు మరియు షరతులకు లోబడి, పైపులైనులు వేయుటకైన భూమి వినియోగదారుని హక్కు, రాష్ట్ర

ప్రభుత్వము నందు నిహితమగుటకు బదులుగా ప్రకటన ప్రచురించబడిన తేదీన లేదా ఉత్తరువులో నిర్దిష్టపరచబడునట్టి ఇతర తేదీన, పైపులైనులు వేయుటకు ప్రతిపాదించబడిన కార్పోరేషనులో నిహితమగునని వ్రాతమూలకమైన ఉత్తరువు ద్వారా ఆదేశించవచ్చును మరియు అటు పిమ్మట భూమి వినియోగదారుని హక్కు, అట్లు విధించబడిన నిబంధనలు మరియు షరతులకులోబడి ఋణాదిభారములన్నింటి నుండి విముక్తమై ఆ కార్పొరేషను నందు నిహితమగును.

పైపులైనులు వేయుట. 7. (1) 6వ పరిచ్ఛేదము క్రింద ఏవరేని భూ వినియోగదారుని హక్కు రాష్ట్ర ప్రభుత్వము లేక సందర్భానుసారముగా కార్పొరేషను నందు నిహితమైనప్పుడు,-

(i) రాష్ట్ర ప్రభుత్వము లేక సందర్భానుసారముగా కార్పొరేషనుచే ప్రాధికారమొసగబడిన ఏవరేని వ్యక్తికి మరియు అతని సేవకులకు, కార్మికులకు పైపులైనులు వేయుటకు లేక అవసరమైన ఏదేని ఇతరమైనదానిని చేయుటకై భూమిలో ప్రవేశించుటకు న్యాయ సమ్మతమై వుండును:

అయితే, ఈ క్రింది విషయములలో,-

(ఎ) 3వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద అధిసూచన ప్రచురించబడిన తేదీకి ముందు వెంటనే నివాస సంబంధ ప్రయోజనముల కొరకు ఉపయోగించబడిన ఏదేని భూమి;

(బి) సదరు తేదీకి ముందు వెంటనే అస్తిత్వములోని ఏదేని శాశ్వత కట్టడము ఉన్నటువంటి ఏదేని భూమి;

(సి) నివాస గృహమునకు అనుబంధముగా ఉన్నట్టి ఏదేని భూమి; లేదా

(డి) భూ ఉపరితలము నుండి ఒక మీటరు కంటే తక్కువ లోతులో ఉన్న ఏదేని భూమి; మరియు

(ii) అట్టి భూమిని పైపులైనును వేయుటకు మరియు ఏవేని అట్టి పైపులైనులను నిర్వహించుట పరీక్షించుట, మరమ్మత్తులు చేయుట, మార్చుట, లేక తొలగించుటకు లేదా పైన పేర్కొనబడిన వాటిలో ఏవైనా ఇతర అవసరమైన వాటిని చేయుటకు లేదా అట్టి పైపులైనుల వినియోగమునకు మాత్రమే ఉపయోగించవలెను.

(2) ఉప-పరిచ్ఛేదము (1) యొక్క ఖండము (i) లోని వినాయింపులోనున్న పేరాగ్రాఫ్ (బి) లేక (సి)లో నిర్దిష్టపరచిన ఏవేని విషయములకు సంబంధించి ఏదైనా వివాదము ఉత్పన్నమైనచో, వివాదమును సమర్థ ప్రాధికారమునకు నిర్దేశించవలెను మరియు దానిపై వారి నిర్ణయము అంతిమమైవుండును.

8. ఏదేని పైపులైనును నిర్వహించుట, పరీక్షించుట, మరమ్మత్తు చేయుట లేక తొలగించుటకు లేదా పైపులైనుల వినియోగము కొరకు అవసరమైన ఏదేని ఇతరమైన దానిని చేయుటకు లేదా పైన పేర్కొనిన ఏవేని ప్రయోజనములకైన ఏదేని తనిఖీ చేయుటకు లేక కొలతలు తీయుటకు, ఈ విషయములో రాష్ట్ర ప్రభుత్వము లేక సందర్భానుసారముగా కార్పోరేషనుచే ప్రాధికారమొసగబడిన ఎవరేని వ్యక్తి, పైపులైనులు వేయవలసిన భూమి స్వాధీనదారుకు తగిన నోటీసు ఇచ్చిన తరువాత అవసరమగునంత మంది కార్మికులు మరియు సహాయకులతో, దానిలో ప్రవేశించవచ్చును: తనిఖీ మొదలగువాటి కొరకు భూమిలో ప్రవేశించుటకు అధికారము.

అయితే, అది అత్యవసరమైనదని అట్టి వ్యక్తి సంతృప్తి చెందిన యెడల, అట్టి నోటీసు యొక్క అవసరము లేదు:

అయితే ఇంకనూ, ఈ పరిచ్ఛేదము క్రింద ఏవేని అధికారములను వినియోగించునప్పుడు, అట్టి వ్యక్తి లేక అట్టి వ్యక్తి యొక్క కార్మికులు లేక

సహాయకులు సాధ్యమైనంత వరకు అట్టి భూమికి తక్కువ హాని లేక నష్టము కలుగునట్లు చూడవలెను.

భూ వినియోగమునకైన నిర్బంధనలు.

9. (1) 6వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ప్రకటించబడిన దానికి సంబంధించి భూమి యొక్క యజమాని లేదా స్వాధీనదారు, 3వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద అధిసూచన తేదీకి ముందు వెంటనే ఏ ప్రయోజనము కొరకు అట్టి భూమిని ఉపయోగించుటకు ఉంచబడినదో అట్టి భూమిని ఉపయోగించుకొనడానికి అర్హత కలిగియుండును:

అయితే, 6వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ప్రకటించబడిన తరువాత అట్టి స్వంతదారు లేదా స్వాధీనదారు,-

(i) ఏదేని భవనమును లేదా ఏదేని ఇతర కట్టడమును నిర్మించరాదు;

(ii) ఏదేని చెరువును, బావిని, జలాశయమును లేదా అనకట్టను నిర్మించరాదు లేక తవ్వించరాదు;

(iii) ఆ భూమిలో ఏదేని చెట్టును నాటరాదు.

(2) ఏదేని పైపులైను వేయబడిన భూమి యొక్క యజమానిగాని లేదా స్వాధీనదారుగాని పైపులైనుకు ఏ విధముగాను, ఏ రీతిలోనైననూ నష్టము కలిగించరాదు లేదా నష్టము కలుగజేయు దేనినైననూ అనుమతించరాదు.

(3) 6వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ప్రకటించబడిన దానికి సంబంధించిన భూమి యజమాని లేక స్వాధీనదారు ఆ భూమిపై,-

(ఎ) ఏదేని భవనమును లేదా ఏదేని కట్టడమును నిర్మించిన యెడల;

(బి) ఏదేని బావిని, చెరువును, జలాశయమును లేదా ఆనకట్టను నిర్మించిన యెడల;

(సి) ఏవేని చెట్లను నాటిన యెడల,

సమర్థప్రాధికారిచే దరఖాస్తు చేయబడినమీదట అట్టి భూమి యొక్క స్థానిక పరిమితులు తన అధికారితా పరిధిలోనున్నట్టి కలెక్టరు, తాను సబబని భావించినట్టి విచారణ జరిపిన తరువాత, భవనమును, కట్టడమును, జలాశయమును, ఆనకట్టను లేదా చెట్టును తొలగించవలెను లేదా బావిని లేదా చెరువును పూడ్చివేయునట్లు చూడవలెను, మరియు అట్టి తొలగింపుకు లేదా పూడ్చివేయుటకైన ఖర్చులను అట్టి యజమాని లేదా స్వాధీనదారు నుండి వసూలు చేయవలెను.

10. (1) ఎవరేని వ్యక్తిచే 5, 7 లేదా 8వ పరిచ్ఛేదముల ద్వారా ఒసగబడిన అధికారములను వినియోగించబడునప్పుడు, పైపులైనును వేయుటకు ప్రతిపాదించిన లేక వేయుచున్న లేక వేసిన భూమి యందు హితమును కలిగియున్నట్టి ఎవరేని వ్యక్తిచే ఏదేని చెరుపు, నష్టము లేదా హానికి గురిఅయినపుడు, రాష్ట్రప్రభుత్వము లేదా సందర్భానుసారముగ కార్పోరేషను, అట్టి చెరుపునకు లేదా నష్టమునకు లేదా హానికి గురిఅయినట్టి వ్యక్తికి నష్టపరిహారమును చెల్లించవలెను మరియు మొదటిసారిగా సమర్థ ప్రాధికారముచే అట్టి మొత్తము నిర్ధారించబడవలెను. పరిహారము.

(2) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద సమర్థప్రాధికారముచే నిర్ధారించబడినట్టి నష్టపరిహార మొత్తము పక్షకారులలోని ఏ ఒకరికైననూ అంగీకారము కానిచో, ఏ ఒక పక్షకారునిచేనైనను ఆ భూమి లేదా అందులోని ఏదేని భాగము ఎవరి అధికారితా పరిధిలో ఉన్నదో ఆ కలెక్టరుకు దరఖాస్తు చేసుకున్న మీదట, ఆ కలెక్టరుచే నష్ట పరిహార మొత్తమును నిర్ధారించబడవలెను.

(3) సమర్థప్రాధికారము లేదా సందర్భానుసారముగ కలెక్టరు ఉప-పరిచ్ఛేదము (1) లేదా సందర్భానుసారముగ ఉప-పరిచ్ఛేదము (2) క్రింద నష్టపరిహారమును నిర్ధారించుచున్నప్పుడు, ఈ క్రింది కారణాల వలన

భూమియందు హితమును కలిగియున్న ఎవరేని వ్యక్తిచే చెరుపు లేదా నష్టమునకు గురిఅయిన వ్యక్తికైన కారణమును దృష్టియందుంచుకొనవలెను, అవేవనగా,–

(i) పరిచ్ఛేదము 5,7,8 ల క్రింద అధికారములను వినియోగించుచున్నప్పుడు ఆ భూమిలో ఉన్నటువంటి చెట్లు లేదా పొలంమీద పంటలు ఏవేని ఉన్నచో వాటిని తొలగించినప్పుడు;

(ii) అట్టి వ్యక్తికి చెందిన లేదా అతని స్వాధీనములో ఉన్న ఇతర భూముల నుండి పైపులైను వేయబడిన భూమి తాత్కాలికంగా వేరుపడినప్పుడు;

(iii) ఏదేని ఇతర చర లేదా స్థిరాస్థికి లేదా అట్టి వ్యక్తుల సంపాదనకు ఏదేని ఇతర రీతిలో ఏదేని హాని కలిగినప్పుడు:

అయితే, నష్టపరిహారమును నిర్ధారించుటలో 3వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద అధిసూచన ప్రచురించబడిన తేదీ తరువాత ఆ భూమిపై చేయబడిన ఏదేని కట్టడము లేదా ఇతర అభివృద్ధి పనులను పరిగణలోనికి తీసుకొనరాదు.

(4) ఎవరేని భూవినియోగదారుని హక్కు, రాష్ట్ర ప్రభుత్వము లేదా సందర్భానుసారముగ కార్పోరేషన్‌లో నిహితమై ఉన్నప్పుడు, ఉప-పరిచ్ఛేదము (1) క్రింద చెల్లించవలసిన పరిహారము ఏదైనా ఉన్నచో, అది అదనముగా ఉండును మరియు అట్లు నిహితమైయున్నకారణంగా ఏదేని రీతిలో ఏవిధంగానైనను ఆ భూమిలోని అనుభవపు హక్కుకు భంగము కలిగినట్టి యజమాని లేదా ఎవరేని ఇతర వ్యక్తికి చెల్లించవలెను మరియు 3వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద అధిసూచన ప్రచురించబడిన తేదీన భూమి యొక్క మార్కెట్ విలువపై పది శాతము చొప్పున నష్టపరిహారమును లెక్కించవలెను.

(5) సదరు తేదీన భూమి యొక్క మార్కెట్ విలువ సమర్థ ప్రాధికారముచే నిర్ధారించబడవలెను మరియు ఆ విధంగా సమర్థ ప్రాధికారముచే నిర్ధారించబడిన విలువ పక్షకారులలోని ఏ ఒక్కరికైనను అంగీకారము కానిచో ఉప-పరిచ్ఛేదము (2) లో నిర్దేశించబడినట్లుగా పక్షకారులలో ఎవరైననూ కలెక్టరుకు దరఖాస్తు చేసుకొనవలెను మరియు కలెక్టరుచే అది నిర్ధారించబడవలెను.

(6) ఉప-పరిచ్ఛేదము (2) లేదా ఉప-పరిచ్ఛేదము (5) ల క్రింద కలెక్టరు యొక్క నిర్ణయము అంతిమమైనదై ఉండును.

పరిహారము జమ మరియు చెల్లింపు.

11. (1) 10వ పరిచ్ఛేదము క్రింద నిర్ధారించబడినట్టి నష్టపరిహారము మొత్తమును రాష్ట్ర ప్రభుత్వము లేదా సందర్భానుసారముగ కార్పోరేషన్ చే విహితపరచబడినట్టి కాలావధి లోపుగా మరియు అట్టి రీతిలో సమర్థ ప్రాధికారి వద్ద జమచేయబడవలెను.

(2) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద విహితపరచబడినట్టి కాలావధిలోపుగా పరిహారము మొత్తమును జమచేయక పోయినచో రాష్ట్ర ప్రభుత్వము లేదా సందర్భానుసారముగ కార్పోరేషను, ఉప-పరిచ్ఛేదము (1) క్రింద విహితపరచబడినట్టి కాలావధి తరువాత ఒక సంవత్సరము లోపల నష్టపరిహారమును జమచేసినట్లైతే సంవత్సరమునకు తొమ్మిది శాతము చొప్పున, మరియు సదరు ఒక సంవత్సర కాలావధి ముగిసిన తరువాత నష్టపరిహారము మొత్తమును జమచేసినట్లైతే సంవత్సరమునకు పదిహేను శాతము చొప్పున వడ్డీని చెల్లించవలెను.

(3) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద నష్టపరిహారము జమ చేయబడిన తరువాత రాష్ట్ర ప్రభుత్వము లేదా సందర్భానుసారముగ కార్పోరేషను తరుపున సమర్థప్రాధికారము దానినుండి అర్హులైన వ్యక్తులకు నష్టపరిహారమును చెల్లించవలెను.

(4) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద జమచేయబడిన పరిహారపు మొత్తములో అనేక మంది వ్యక్తులు క్లెయిమ్ చేయుటకు ఆశక్తి చూపుతున్నప్పుడు, సమర్థప్రాధికారము తన అభిప్రాయములో నష్టపరిహారమును తీసుకొనుటకు అర్హులైన వ్యక్తులను నిర్ధారించవలెను మరియు ఆ మొత్తమును అందులోని ప్రతి ఒక్కరికి చెల్లించవలెను.

(5) నష్టపరిహారమును లేదా అందులో ఏదేని భాగమును లేదా విభాజనము చేసిన దానిని లేదా అందులోని ఏదేని భాగమును ఏ వ్యక్తులకు చెల్లించవలెనను దానిపై ఏదేని వివాదము ఏర్పడినచో, సమర్థప్రాధికారము, ఆ భూమి లేదా అందులోని ఏదేని భాగము ఉన్న పరిమితులు ఎవరి అధికారితాపరిధిలోనికి వచ్చునో ఆ కలెక్టరుకు నిర్దేశించవలెను మరియు దానిపై కలెక్టరు యొక్క నిర్ణయము అంతిమమైనదై ఉండును.

కలెక్టరు మరియు సమర్థ ప్రాధికారము సివిలు న్యాయస్థానపు అధికారములను కలిగి యుండుట. 1908లోని 5వ చట్టము.

12. ఈ అధ్యాదేశపు ప్రయోజనముల కొరకు కలెక్టరు మరియు సమర్థప్రాధికారము, ఈ క్రింది విషయములకు సంబంధించి సివిలు ప్రక్రియా స్మృతి, 1908 క్రింది ఒక దావాను విచారించుటలో సివిలు న్యాయస్థానమునకుగల్ల అధికారములన్నింటిని కలిగియుందురు, అనేవనగా,-

(ఎ) ఎవరేని వ్యక్తిని పిలుచుటకు మరియు హాజరు అగునట్లు చూచుటకు మరియు అతనిని ప్రమాణము చేయించి విచారించుట;

(బి) ఏదేని దస్తావేజును కనుగొనుట మరియు దాఖలు పరచునట్లు చూచుట;

(సి) ప్రమాణాలతో సాక్ష్యమును స్వీకరించుట;

(డి) ఏదేని న్యాయస్థానము లేదా కార్యాలయము నుండి ఏదేని ప్రభుత్వ రికార్డును అభ్యర్థించుట;

(ఇ) సాక్షులను విచారించుటకై కమీషనును జారీ చేయుట.

సద్భావనతో తీసుకొన్న చర్యలకు రక్షణ.

13. (1) ఈ అధ్యాదేశము లేక దాని క్రింద చేయబడిన ఏవేని నియమములు లేక జారీచేయబడిన అధిసూచనలను పురస్కరించుకుని సద్భావముతో చేసిన లేక చేయుటకు ఉద్దేశించిన దేనికైనను ఎవరేని వ్యక్తిపై ఎటువంటి దావా, అభియోగము లేక ప్రొసీడింగులు ఉండవు.

(2) ఈ అధ్యాదేశము లేక దాని క్రింద చేయబడిన ఏవేని నియమములు లేక జారీ చేయబడిన అధిసూచనలను పురస్కరించుకొని సద్భావముతో చేసిన లేక చేయుటకు ఉద్దేశించిన దేనివలననైను కలిగిన లేక కలుగగలుగు ఏదేని చెరుపు, నష్టము లేక హానికి రాష్ట్రప్రభుత్వము, కార్పొరేషను లేక సందర్భానుసారముగా సమర్థప్రాధికారముపై ఎటువంటి దావా, అభియోగము లేక ప్రొసీడింగులు ఉండవు.

సివిలు న్యాయస్థానము యొక్క అధికారితా పరిధికి అడ్డంకి.

14. ఈ అధ్యాదేశముచే లేక దాని క్రింద ఒసగబడిన ఏదేని అధికారమును పురస్కరించుకొని తీసుకొనిన లేక తీసుకొనుటకు ప్రతిపాదించిన ఏదేని చర్యకు సంబంధించి ఈ అధ్యాదేశముచే లేక దాని క్రింద కలెక్టరు లేదా సందర్భానుసారముగా సమర్థప్రాధికారము నిర్ధారించుటకు అధికారము కలిగియుండు ఏదేని విషయముపై సివిలు న్యాయస్థానమునకు ఎట్టి అధికారిత పరిధి ఉండదు మరియు ఏదేని న్యాయస్థానము, ఇతర ప్రాధికార సంస్థ వ్యాజ్యకాలీన నిషేధాజ్ఞలను మంజూరు చేయరాదు.

శాస్తి.

15. (1) 5వ, 7వ పరిచ్ఛేదముల లేక సందర్భానుసారముగా 8వ పరిచ్ఛేదము క్రింద ప్రాధికారమీయబడిన ఏవేని చర్యలను నిర్వహించు ఎవరేని వ్యక్తిని ఉద్దేశపూర్వకంగా ఆడ్డగించు లేదా 5వ పరిచ్ఛేదము క్రింద ఏదేని కందకమును లేక వేయబడిన గుర్తును ఉద్దేశపూర్వకంగా నింపివేసినను, ధ్వంసం చేసినను, లేదా చెరుపు చేసినను, తరలించినను లేదా 9వ పరిచ్ఛేదపు

ఉప-పరిచ్ఛేదము (1)లోని వినాయింపు క్రింద నిషేధించబడిన దేనినైనను ఉద్దేశపూర్వకంగా చేసినవారెవరైనను ఆరు మాసములకు విస్తరించగల కాలావధికి కారావాసముతోను లేదా జరిమానాతోను, లేదా ఆ రెండింటితోను శిక్షింపబడవలెను.

(2) 7వ పరిచ్ఛేదము క్రింద వేసిన ఏదేని పైపుల్లైనును ఉద్దేశపూర్వకంగా తొలగించిన, తరలించిన, చెరుపుకొలిగించిన లేదా ధ్వంసము చేసిన వారెవరైనను ఒక సంవత్సరమునకు తక్కువకానట్టి అయితే మూడు సంవత్సరముల వరకు విస్తరించగల కాలావధికి కఠిన కారావాసముతోను మరియు జరిమానాతోను కూడా శిక్షింపబడవలెను.

కొన్ని అపరాధముల సంజ్ఞేయము. 16. క్రిమినలు ప్రక్రియ స్మృతి, 1973లో ఏమున్నప్పటికిని, 15వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) క్రిందికి వచ్చునట్టి అపరాధమును సదరు స్మృతి యొక్క అర్థపరిధిలో సంజ్ఞేయమైనదిగా భావించవలెను.

చిక్కును తొలగించుటకు అధికారము. 17. ఈ అధ్యాదేశపు నిబంధనలను అమలు జరుపుటలో ఏదేని సందిగ్ధము లేదా చిక్కు ఉత్పన్నమైనచో, ప్రభుత్వము, ఈ అధ్యాదేశము అమలులోనికి వచ్చినప్పట్టి నుండి మూడు సంవత్సరముల కాలావధిలోపల గెజెటులో ఉత్తరువును ప్రచురించుట ద్వారా ఆ చిక్కును తొలగించుటకు ఆవశ్యకమని లేక ప్రయోజనకరమని తోచునట్టి నిబంధనలను చేయవచ్చును.

నియమములు చేయుటకు అధికారము. 18. (1) ప్రభుత్వము ఈ అధ్యాదేశపు ప్రయోజనములన్నింటిని లేక వాటిలో వేటినైననూ నెరవేర్చు నిమిత్తము అధిసూచన ద్వారా నియమములను చేయవచ్చును;

(2) ప్రత్యేకముగాను మరియు పూర్వగామి హక్కు యొక్క సాధారణతకు భంగము కలుగకుండాను ఈ క్రింది అన్ని లేకవాటిలో ఏవేని విషయములకైనట్టి నియమములను చేయవచ్చును, అవేవనగా:-

(ఎ) 3వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద అధిసూచన యొక్క సారాంశము ప్రచురించవలసిన స్థలములు మరియు రీతి;

(బి) 11వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద నష్టపరిహారము మొత్తము జమచేయవలసిన సమయము మరియు రీతి.

(3) ఈ పరిచ్ఛేదము క్రింద చేయబడిన ప్రతి నియమమును దానిని చేసిన తరువాత వీలైనంత వెంటనే అప్పుడు రాష్ట్ర శాసనమండలి అధివేశనమునందున్నచో ఆ అధివేశనములోను, అది అధివేశనములో లేనిచో అవ్యవహితనాంతర అధివేశనములోను దాని సమక్షమున మొత్తము పదునాలుగు దినముల కాలావధిపాటు ఉంచవలెను. ఆ కాలావధి ఒకే అధివేశనములో గాని రెండు అనుక్రమ అధివేశనములలోగాని చేరియుండవచ్చును. అట్లు దానిని ఉంచిన అధివేశనముగాని, అవ్యవహితానంతర అధివేశనము గాని ముగియులోపల శాసనమండలి ఆ నియమములో ఏదేని మార్పు చేయుటకు లేక ఆ నియమమును రద్దు చేయుటకు అంగీకరించినచో, ఆ మార్పు లేక రద్దు అధిసూచింపబడిన తేదీ నుండి, ఆ నియమము అట్లు మార్పు చేయబడిన రూపంలో మాత్రమే అమలుకలిగియుండును లేక సందర్భానుసారముగా రద్దగును, అయినప్పటికినీ, ఏదేని అట్టి మార్పుగాని, రద్దుగాని ఆ నియమము క్రింద అంతకు పూర్వము చేయబడిన దేని శాసనమాన్యతకైనను భంగము కలిగించదు.

ఇతర శాసనముల వర్తింపుకు అడ్డంకి కాదు.

19. ఈ అధ్యాదేశపు నిబంధనలు, భూమి అర్జనకు సంబంధించి తత్సమయమున అమలులోనున్న ఏదేని ఇతర శాసనమునకు అదనముగా ఉండునే గాని వాటిని న్యూనపరచునవిగా ఉండవు.

ఇ.ఎస్.ఎల్. నరసింహన్,
తెలంగాణ గవర్నరు.

ఏ. సంతోష్ రెడ్డి,
ప్రభుత్వ కార్యదర్శి, న్యాయవ్యవహారములు,
శాసన వ్యవహారములు మరియు
న్యాయపాలన, న్యాయశాఖ.

PRINTED AND PUBLISHED BY THE COMMISSIONER OF PRINTING AT LEGISLATIVE ASSEMBLY PRESS, HYDERABAD, 2015.